సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
RNI APTEL / 2018/76380
# సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 07 సంచిక : 341 | పేజీలు : 08, వెల రూ. 2 రూ/ | శుక్రవారం 13-02-2026

20 నెలల పాలన.. 60 విజయాలు..
ప్రజలకు వివరించండి: కూటమి నేతలకు జాబితా ఇచ్చిన సీఎం చంద్రబాబు

ఎన్డీఏ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం చంద్రబాబు సమావేశం

ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేలకు పిలుపు

వ్యక్తిగత కక్షల ప్రస్తావనకు అసెంబ్లీని వేదికగా మార్చవద్దని కూటమి ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు.

జరిగిన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సభకు పూర్తిస్థాయిలో సిద్ధమై సబ్జెక్ట్‌తోనే రావాలని స్పష్టం చేశారు.

20 నెలలుగా కూటమి నేతల మధ్య ఐక్యత కొనసాగుతోందని పేర్కొన్న సీఎం, ఇదే స్ఫూర్తి కింది స్థాయిలోనూ కనిపించాలని అన్నారు.

జిల్లా స్థాయిలో మూడు పార్టీల నాయకులు తరచూ సమావేశాలు నిర్వహిస్తూ ఐక్యతను మరింత బలపర్చుకోవాలని సూచించారు.

అసెంబ్లీ సమావేశాల సమయంలో ఎమ్మెల్యేల పనితీరును సమీక్షిస్తానని చంద్రబాబు తెలిపారు. అవసరమైతే 40 మందిని వ్యక్తిగతంగా పిలిపించుకుని మాట్లాడతానన్నారు.

### వ్యక్తిగత కక్షలు వద్దు..
# సబ్జెక్ట్‌తోనే సభకు రావాలి


**ప్రజలకు జవాబుదారీతనం ఉండాలి**

**మతసామరస్యం అవసరం**

**20 నెలల పాలనలో సాధించిన విజయాలను వివరించిన సీఎం**

**విధ్వంసం నుంచి వికాసం వైపు పురోగతి సాధించాం**

**60 ప్రధాన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల జాబితా విడుదల**



జరిగిన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సభకు పూర్తిస్థాయిలో సిద్ధమై సబ్జెక్ట్‌తోనే రావాలని స్పష్టం చేశారు. 20 నెలలుగా కూటమి నేతల మధ్య ఐక్యత కొనసాగుతోందని పేర్కొన్న సీఎం, ఇదే స్ఫూర్తి కింది స్థాయిలోనూ కనిపించాలని అన్నారు. జిల్లా స్థాయిలో మూడు పార్టీల నాయకులు తరచూ సమావేశాలు నిర్వహిస్తూ ఐక్యతను మిగతా 2లో

### కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్
# హామీలను పూర్తిగా విస్మరించింది

సభకు వెళ్లే దమ్ము, ధైర్యం లేకుంటే రాజీనామా చెయ్
రైతులకు టోకరా
జీవనాడిలో జీవం తీశారు
ఉద్ధరించామని చెప్పడం సిగ్గుచేటు
దమ్ము లేకపోతే రాజీనామా చెయ్ జగన్
పోలవరం ఎత్తు తగ్గించి, ఆరోగ్యశ్రీని చంపేస్తున్నారని ప్రభుత్వంపై విమర్శలు
ప్రతిపక్ష నేతగా జగన్ విఫలమయ్యారని, దమ్ముంటే రాజీనామా చేయాలని డిమాండ్



రాష్ట్ర బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ చేసిన ప్రసంగం పూర్తిగా డొల్లగా, అవాస్తవాలు, కల్పితాలతో నిండి ఉందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల మ్యానిఫెస్టోకు కొన్ని మెరుగులు దిద్ది చదివినట్లుగా ఉందని, రాష్ట్ర అభివృద్ధిపై కూటమి ప్రభుత్వానికి ఎలాంటి దశ, దిశ లేదని ఆమె ఎద్దేవా చేశారు. 19 నెలల పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే గవర్నర్‌తో పచ్చి అబద్ధాలు చెప్పించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వానికి మిగతా 2లో

## బొత్స, మంత్రి పార్థసారథి మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు!



- ఏపీ శాసనమండలిలో సంక్షేమ పథకాలపై తీవ్ర వాగ్వాదం
- ప్రభుత్వ వాదనలు అబద్ధమని, నిరూపిస్తే క్షమాపణ చెబుతానని బొత్స సవాల్
- బొత్స సవాల్‌ను స్వీకరిస్తున్నామని, ఏ శిక్షకైనా సిద్ధమని మంత్రి పార్థసారథి ప్రతిసవాల్
- అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలపై ఇరుపక్షాల మధ్య మాటల యుద్ధం
- పింఛన్ల తొలగింపు ఆరోపణలపై వివరణ ఇచ్చిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సమావేశాలు గురువారం అధికార, మిగతా 2లో

### 'అసెంబ్లీలో మన గొంతు
# వినిపించకూడదని కుట్ర'

**మండలిలో బలం ఉంది కాబట్టి**

లడ్డూ వ్యవహారంపై ప్రశ్నించడాన్ని చంద్రబాబు తట్టుకోలేకపోతున్నారు

చేసిన తప్పులకు క్షమాపణ చెప్పాల్సింది చంద్రబాబే

టీటీడీలో నెయ్యి సప్లైపై ఒక పక్కా విధానం

2014--19 మధ్య కూడా అభియోగాలు ఎదుర్కొంటున్న కంపెనీలు నెయ్యి సరఫరా



శాసనసభ, మండలి బడ్జెట్ సమావేశాల సందర్భంగా వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మాజీ ముఖ్యమంత్రి, మిగతా 2లో

### పాత గణాంకాలతో వైసీపీ పేటీఎం బ్యాచ్‌లు
# బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయి

**వైసీపీది తప్పుడు ప్రచారం చేస్తోందంటూ అచ్చెన్నాయుడు ఫైర్**

జగన్ పాలనలో రైతు కుటుంబం సగటు అప్పు రూ. 2.45 లక్షలకు చేరిందని విమర్శ

రైతు ఆత్మహత్యల్లో గత పాలనలో ఏపీ టాప్-3లో ఉందని ఆరోపణ

మండలిని శాసించాలని బొత్స ప్రయత్నించడం హాస్యాస్పదం: మంత్రి అచ్చెన్నాయుడు



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, వైసీపీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. వైసీపీ పేటీఎం బ్యాచ్‌లు 2018-19 నాటి పాత గణాంకాలను చూపిస్తూ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం మిగతా 2లో

## గడ్డాలు, మీసాలు మాకూ ఉన్నాయి



- గడ్డాలు, మీసాలు తమకూ ఉన్నాయని మాజీ మంత్రి అంబటి రాంబాబు కి టీడీపీ నేత బుద్దా వెంకన్నస్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.
- లక్కీ డ్రా పేరుతో మోసం చేసిన కేసులో అంబటిని కోర్టుకు హాజరుపరుస్తున్న నేపథ్యంలో ఆయన 'పుష్ప' సినిమా హీరో స్టైల్లో తగ్గేలే అంటూ వార్నింగ్ ఇచ్చారు. మిగతా 2లో

# వైట్‌హౌస్‌లో ట్రంప్-నెతన్యాహు కీలక భేటీ



ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అగ్ర రాజ్యంలో పర్యటన ఆసక్తి రేపుతోంది.

ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అగ్ర రాజ్యంలో పర్యటన ఆసక్తి రేపుతోంది. వైట్‌హౌస్‌లో 3 గంటల పాటు ట్రంప్-నెతన్యాహు రహస్యంగా సమావేశం అయ్యారు.ఇక ఇద్దరి సమావేశం తర్వాత ట్రంప్ ట్రూత్ సోషల్ మీడియాలో మిగతా 2లో

# 260 కంపెనీలతో భారత్‌కు బ్రెజిల్ అధ్యక్షుడు



బ్రెజిల్ ప్రెసిడెంట్ లూలా డ సిల్వా భారత పర్యటనకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

బ్రెజిల్ ప్రెసిడెంట్ లూలా డ సిల్వా భారత పర్యటనకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఏకంగా 260 కంపెనీలకు చెందిన డెలిగేషన్‌తో ఆయన మిగతా 2లో

### ఏపీ అసెంబ్లీలో ఆసక్తికర సన్నివేశం..
## పవన్ ఛాంబర్లో బాలయ్య



- ఉప ముఖ్యమంత్రి ఛాంబర్‌లో పవన్ కళ్యాణ్‌తో మర్యాదపూర్వక భేటీ
- పవన్ కళ్యాణ్‌తో మొదట బాలకృష్ణ, ఆ తర్వాత నాగబాబు సమావేశం
- గిద్దలూరు నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే అశోక్ రెడ్డి వినతిపత్రం అందజేత

ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు రెండోరోజు జరుగుతున్నాయి. ఈ క్రమంలో అసెంబ్లీలో ఆసక్తికర మిగతా 2లో

విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదని వైసీపీకి హితవు

పారిశ్రామికవేత్తల నుంచి కప్ టీ, కేక్ తప్ప ఏమీ తీసుకోలేదని వెల్లడి

"నాపై విమర్శలు చేయాలనుకుంటే ఒక్క విషయంలో చేయవచ్చు.

టాటా సన్స్ ఛైర్మన్‌ను కలిసినప్పుడు ఆయన బాంబే హౌస్‌లో ఒక కప్పు టీ ఇచ్చారు. దావోస్‌లో నా పుట్టినరోజున కాగ్నిజెంట్ వారు ఒక కేక్ ఇచ్చారు.

అంతకుమించి మేం లాలూచీ పడాల్సిన అవసరం లేదు. ఒక కప్పు టీ కంటే నేను వారి వద్ద ఎక్కువ తీసుకున్నట్లు నిరూపిస్తే ఏ చర్యకైనా సిద్ధం" అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వైసీపీకి సవాల్ విసిరారు.

పరిశ్రమలకు భూముల కేటాయింపుల్లో ఎలాంటి అవినీతికి తావులేదని, తమ ప్రభుత్వ ఏకైక లక్ష్యం యువతకు ఉద్యోగాలు కల్పించడమేనని ఆయన స్పష్టం చేశారు.

శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో పరిశ్రమలకు 99 పైసలకే భూముల కేటాయింపు అంశంపై వాడీవేడి చర్చ జరిగింది.

### ఒక కప్పు టీ కంటే ఎక్కువ తీసుకున్నట్టు నిరూపిస్తే
# ఏ చర్యకైనా సిద్ధం

**భూ కేటాయింపులపై మండలిలో వాడి - వేడి చర్చ..**

**విశ్వసనీయత ఉన్న 5 కంపెనీలకే 99 పైసలకు భూములిచ్చాం**



గత 20 నెలల్లో ప్రభుత్వం కేటాయించిన భూములు, కుదుర్చుకున్న ఒప్పందాలు (ఎంవో యూలు), వాటి ధరల వివరాలపై వైసీపీ సభ్యులు తూమాటి మాధవరావు, వరుదు కల్యాణి, పండుల రవీంద్రబాబు ప్రశ్నలు లేవనెత్తారు. "నాపై విమర్శలు చేయాలనుకుంటే మిగతా 2లో

### వైఫల్యాలపై నిలదీస్తాం..
## అన్యాయాన్ని ప్రశ్నిస్తాం



- అసెంబ్లీలో ప్రశ్నిస్తామనే కారణంగా తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వటం లేదని.. ప్రతిపక్ష హోదా ఇవ్వటానికి ప్రభుత్వం భయపడుతోందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అన్నారు.
- ప్రజల గొంతును వినిపిస్తే ప్రభుత్వం తట్టుకోలేకపోతోందన్నారు.

అసెంబ్లీలో ప్రశ్నిస్తామనే కారణంగా తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వటం లేదని.. ప్రతిపక్ష హోదా మిగతా 2లో

## వైట్‌హౌస్‌లో ట్రంప్-నెతన్యాహు కీలక భేటీ

కీలక వ్యాఖ్యలు చేశారు. టెహ్రాన్‌తో చర్చలు జరుగుతున్నాయని.. దౌత్యం అనిశ్చితంగానే ఉందని తెలిపారు. చర్చలు విఫలమైతే సమన్వయం కొనసాగుతుందని సంకేతాలు ఇచ్చారు. ఇరాన్‌తో నిరంతర చర్చలకు ఒత్తిడి తెచ్చానని.. ఇప్పటికీ చర్చలకు డోర్లు తెరిచే ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తానికి వార్నింగ్‌ల దగ్గర నుంచి చర్చలకు ట్రంప్ తెరలేపారు.డిసెంబర్ 28 నుంచి ఇరాన్‌లో ఉద్రిక్తత పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఖమేనీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేశారు. పెద్ద ఎత్తున హింస చెలరేగింది. ఇక భద్రతా దళాల కాల్పుల్లో 30 వేల మంది చనిపోయారు. దీంతో ట్రంప్ రంగంలోకి దిగి.. నిరసనకారులను చంపితే సైనిక చర్యకు దిగుతామని వార్నింగ్ ఇచ్చారు. అన్నట్టుగానే యూఎస్ఎస్ అబ్రహం లింకన్ నౌక అరేబియా సముద్రానికి వచ్చి మోహరించింది. తక్షణమే అణు ఒప్పందం చేసుకోవాలని ఇరాన్‌పై ట్రంప్ తీవ్ర ఒత్తిడి చేశారు. ప్రస్తుతం రెండు దేశాల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఇలాంటి తరుణంలో ట్రంప్-నెతన్యాహు భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.ఇదిలా ఉంటే అమెరికా నేతృత్వంలో ఏర్పడిన బోర్డ్ ఆఫ్ పీస్‌లో ఇజ్రాయెల్ చేరింది. చాలా రోజుల తర్జన భర్జన తర్వాత నెతన్యాహు సంతకం చేశారు. ఈ ఫోరమ్‌లో పాశ్చాత్య భాగస్వాములతో పాటు టర్కీ, ఖతార్ కూడా ఉన్నాయి. గతంలో గాజాలో వారి పాత్రపై ఇజ్రాయెల్ విమర్శలు చేసింది. మొత్తానికి శాంతి మండలిలో ఇజ్రాయెల్ చేరింది.

## 260 కంపెనీలతో భారత్‌కు బ్రెజిల్ అధ్యక్షుడు

ఈ నెల 19 నుంచి 21 వరకు మూడ్రోజుల పర్యటనకు వస్తున్నట్లు ఆ దేశ విదేశాంగ శాఖ తెలిపిందిభారత్‌కు వస్తున్న ఈ బృందం.. బ్రెజిల్ చరిత్రలో విదేశీ పర్యటనకు వెళ్తున్న అతిపెద్ద బృందం కావడం గమనార్హం. అంతేకాదు బ్రెజిల్‌లో ఎన్నికలకు ముందు అధ్యక్షుడు లూలా చివరి విదేశీ పర్యటన కూడా ఇదే. గతేడాది జులైలో బ్రెజిల్ వెళ్లిన ప్రధాని మోదీ.. లూలాతో పలు కీలక అంశాలపై చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే భారత్‌లో లూలా పర్యటనకు బ్రెజిల్ అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు ప్రెసిడెంట్ లూలా ప్రిన్సిపల్ ఫారెన్ పాలసీ సలహాదారు సెల్సో అమోరిమ్ తెలిపారు.వ్యూహాత్మక రంగాలు, బయోటెక్నాలజీ వంటి రంగాల్లో సహకారానికి ఈ పర్యటనలో పెద్దపీట వేయనున్నట్లు సమాచారం. ఢిల్లీలో జరిగే ఏఐ సమ్మిట్‌లో ప్రెసిడెంట్ లూలా పాల్గొంటారని, అదే సమయంలో విదేశాంగ శాఖ సహకారంతో భారీ బిజినెస్ సమావేశం ఏర్పాటు చేయనున్నామని బ్రెజిల్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ ఏజెన్సీ హెడ్ జార్జ్ వియానా తెలిపారు. భారత్‌కు తాము చేసే ఎగుమతులను ఇతర రంగాలకు కూడా వ్యాప్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆయన చెప్పారు. 260 బ్రెజిల్ కంపెనీల ప్రతినిధులు ఢిల్లీలో జరిగే బిజినెస్ మీటింగ్‌లో పాల్గొంటారని స్పష్టంచేశారు.

## బొత్స, మంత్రి పార్థసారథి మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు!

విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదాలతో దద్దరిల్లాయి. సంక్షేమ పథకాల అమలుపై వైసీపీ, టీడీపీ నేతల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. ముఖ్యంగా వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లతో సభా వాతావరణం వేడెక్కింది.గవర్నర్ ప్రసంగంలో పేర్కొన్న 'అన్నదాత సుఖీభవ' పథకం కింద రూ.20,000 ఇచ్చినట్లు చెప్పడం పూర్తిగా అవాస్తవమని బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ప్రభుత్వం చెప్పింది నిజమని నిరూపిస్తే తాను బహిరంగంగా క్షమాపణ చెప్పడానికి సిద్ధమని సవాల్ విసిరారు. ఇదే క్రమంలో 'వసతి దీవెన' నిధులు ఇప్పటికీ విడుదల కాలేదని, ప్రైవేటు ఆసుపత్రులు 'ఆరోగ్యశ్రీ'ని నిరాకరిస్తున్నాయని, 'తల్లికి వందనం' సక్రమంగా అందడం లేదని విమర్శించారు. "మేం సభను తప్పుదోవ పట్టించడం లేదు. అధికార పక్షం మా ఆరోపణలు తప్పని రుజువు చేస్తే, మా మాటలు వెనక్కి తీసుకుని సారీ చెబుతాం" అని బొత్స స్పష్టం చేశారు. అలాగే గత 19 నెలల్లో 60 ఏళ్లు నిండిన వారికి ఎన్ని కొత్త పింఛన్లు ఇచ్చారని, తాము పెట్టిన అర్హత నిబంధనలను ఏమైనా మార్చారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు.బొత్స ఆరోపణలకు మంత్రి కొలుసు పార్థసారథి అంతే దీటుగా స్పందించారు. బొత్స సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. 'తల్లికి వందనం' నిధులు నియోజకవర్గాలు, జిల్లాల వారీగా పంపిణీ చేసినట్లు పత్రాలతో సహా నిరూపిస్తామని, ఒకవేళ రుజువు చేయలేకపోతే ఏ శిక్షకైనా సిద్ధమని ప్రతిసవాల్ విసిరారు. 'అన్నదాత సుఖీభవ' కింద 48 లక్షల మందికి లబ్ధి చేకూరితే, "ఒక్కరికీ పడలేదు" అనడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. "నేను ఛాలెంజ్ చేస్తున్నా. రండి చెక్ చేద్దాం" అంటూ బొత్సను చర్చకు ఆహ్వానించారు.ఈ చర్చలో పింఛన్ల అంశంపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జోక్యం చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 20 నెలల్లో ఒక్క పింఛనూ తొలగించలేదని స్పష్టం చేశారు. 4.7 లక్షల మరణాల కారణంగా 2.7 లక్షల పింఛన్లు ఆగిపోయాయని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 63.2 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నామని వివరణ ఇచ్చారు. మొత్తం మీద, సంక్షేమ పథకాల అమలు విషయంలో ఇరుపక్షాల ఆరోపణలు, ప్రత్యారోపణలతో మండలిలో రాజకీయ వేడి కొనసాగుతోంది.

## గడ్డాలు, మీసాలు మాకూ ఉన్నాయి

గడ్డాలు, మీసాలు తమకూ ఉన్నాయని మాజీ మంత్రి అంబటి రాంబాబు కి టీడీపీ నేత బుద్దా వెంకన్నస్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.లక్కీ డ్రా పేరుతో మోసం చేసిన కేసులో అంబటిని కోర్టుకు హాజరుపరుస్తున్న నేపథ్యంలో ఆయన 'పుష్ప' సినిమా హీరో స్టైల్లో తగ్గేలే అంటూ వార్నింగ్ ఇచ్చారు. దీంతో అంబటి తీరుపై బుద్దా వెంకన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకూ గడ్డాలు, మీసాలున్నాయని, తాము కూడా తగ్గేది లేదని హెచ్చరించారు. సీఎం చంద్రబాబుపై దూషణలు ఆపకపోతే ఊరుకోమన్నారు. అంబటిపై పలు అవినీతి కేసులున్నాయని, కోర్టుకు వెళ్తూ 'పుష్ప'లా స్టంట్ చేయడం దారుణమని బుద్దా వెంకన్న మండిపడ్డారు.కాగా వైసీపీ హయాంలో అప్పటి మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల పేరుతో సత్తెనపల్లి నియోజకవర్గంలో లక్కీ డ్రా నిర్వహించారు. అయితే ఇందులో అంబటి భారీగా అవినీతికి పాల్పడ్డారని జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో అంబటిపై కేసు నమోదు అయింది. ఇప్పటికే రెండు కేసులో ఆయన రిమాండ్ ఖైదీగా జైలులో ఉన్నారు. ఈ రెండు కేసుల్లోనూ ఆయనకు బెయిల్ మంజూరు అయింది. అంతలోనే లక్కీ డ్రా పేరుతో మోసం చేసిన కేసులో ఆయన్ను కోర్టులో హాజరుపర్చేందుకు కోర్టులో పీటీ వారెంట్ దాఖలు చేశారు.

## దేశాన్ని అమ్మింది కాంగ్రెసే

"దేశ ప్రయోజనాలను ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) వంటి అంతర్జాతీయ సంస్థలకు తాకట్టు పెట్టింది కాంగ్రెస్ సారథ్యంలోని యూపీఏ ప్రభుత్వమే. పేదలు, రైతుల ప్రయోజనాలను వాటికి అమ్మేసింది. ఏకంగా దేశాన్నే అమ్మేసింది"అంటూ దుయ్యబట్టారు కేంద్రంలో అధికారంలో ఉండగా షెర్మెల్ షేక్ చర్చల సందర్భంగా దేశాన్ని దాయాది పాకిస్తాన్‌కు తనఖా పెట్టిన, ఏకంగా మన సార్వభౌమత్వం విషయంలో రాజీ పడ్డ చరిత్ర కూడా కాంగ్రెస్‌దేనని ఎద్దేవా చేశారు. కేంద్ర బడ్జెట్ 2026--27పై లోక్‌సభలో జరిగిన చర్చకు నిర్మల బుధవారం సాయంత్రం బదులిచ్చారు. మన దేశాన్ని అమ్మగల, కొనగల వాడెవరూ పుట్టలేదంటూ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలను ఆమె పునరుద్ఘాటించారు. ప్రధాని నరేంద్ర మోదీ అలాంటి పని ఎప్పటికీ చేయబోరని స్పష్టం చేశారు. ఇంధన, ఆర్థిక, ఆహార, డేటా భద్రత తదితరాలపై రాహుల్ లేవనెత్తిన ఆందోళనలను కొట్టిపారేశారు. ఆ విషయాల్లో అవసరమైన అన్ని చర్యలూ కేంద్రం తీసుకుందని, బడ్జెట్‌లో వాటికి చాలినన్ని నిధులు కేటాయించిందని చెప్పారు. సంబంధిత గణాంకాలను సభకు చదివి వినిపించారు.

## ఏపీ అసెంబ్లీలో ఆసక్తికర సన్నివేశం.. పవన్ ఛాంబర్లో బాలయ్య

సంఘటన కనిపించింది. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ..డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను ఆయన ఛాంబర్ లో కలిశారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఆవరణలో ఎదురుపడితే మర్యాదపూర్వకంగా పలుకరించుకునే ఇద్దరు నేతలు.. ఛాంబర్లో సమావేశం కావడంతో..కీలక అంశాలపైనే చర్చించి ఉంటారని సమాచారం. ముఖ్యంగా హిందూపురం నియోజకవర్గానికి సంబంధించిన విషయాలు, ఇటీవల రాష్ట్ర రాజకీయాల్లో చోటుచేసుకున్న పరిణామాలపై మాట్లాడుకున్నట్లు తెలుస్తోంది. గతంలో బాలయ్య హోస్ట్ చేసిన అన్ స్టాపబుల్ షోలో ఇద్దరూ కలిసి ఒక వేదికపై కనిపించారు. మళ్లీ చాలాకాలం తర్వాత ఇద్దరూ ఇలా ఎదురెదురుగా కూర్చుని.. రాజకీయ పరమైన అంశాలపై చర్చించడం ఇరు పార్టీల శ్రేణుల్లో చర్చలకు దారితీసింది.ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌ను హిందూపురం టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, జనసేన ఎమ్మెల్సీ నాగబాబు వేర్వేరుగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఉప ముఖ్యమంత్రి ఛాంబర్‌లో బాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇరువురు ప్రస్తుత పరిణామాలు, వివిధ అంశాలపై చర్చించినట్లుగా సమాచారం. ఆ తర్వాత నాగబాబు కూడా సోదరుడిని కలిశారు.అంతకుముందు, శాసనసభలో మంత్రి లోకేశ్, నందమూరి బాలకృష్ణ పక్కపక్కనే కూర్చుని మాట్లాడుకోవడం అందరి దృష్టిని ఆకర్షించింది. బాలకృష్ణ ఏదో చెబుతుండగా లోకేశ్ ఆసక్తిగా వింటున్నట్లు కనిపించింది. ఇదిలా ఉండగా, గిద్దలూరు నియోజకవర్గం సమస్యలపై పవన్ కల్యాణ్‌కు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి వినతి పత్రం అందజేశారు.

## వైఫల్యాలపై నిలదీస్తాం.. అన్యాయాన్ని ప్రశ్నిస్తాం

ఇవ్వటానికి ప్రభుత్వం భయపడుతోందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అన్నారు. ఆ పార్టీ శాసనసభా పక్ష సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల గొంతును వినిపిస్తే ప్రభుత్వం తట్టుకోలేకపోతోందన్నారు. రాష్ట్రంలో క్యాష్, లోకేష్, సూట్ కేసు అన్నట్టుగా వ్యవహారం నడుస్తోందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై మండలిలో గట్టిగా నిలదీస్తాం. అన్యాయపు పోకడలను గట్టిగా ప్రశ్నిస్తామని లేళ్ల అప్పిరెడ్డి స్పష్టం చేశారు."అంబటి రాంబాబును అన్యాయంగా అరెస్టు చేయటం నుండి మా నేతలపై అక్రమ కేసుల వరకు చర్చిస్తాం. తిరుమల లడ్డూ విషయంలో కూడా చంద్రబాబు హిందూ భక్తుల మనోభావాలను దెబ్బ తీశారు. మా హయాంలో నాణ్యత లేని నెయ్యి టాంకర్లను వెనక్కు పంపాం. అవన్నీ పక్కాగా రికార్డులు కూడా ఉన్నాయి.

## వ్యక్తిగత కక్షలు వద్దు.. సబ్జెక్ట్‌తోనే సభకు రావాలి

మరింత బలపర్చుకోవాలని సూచించారు.అసెంబ్లీ సమావేశాల సమయంలో ఎమ్మెల్యేల పనితీరును సమీక్షిస్తానని చంద్రబాబు తెలిపారు. అవసరమైతే 40 మందిని వ్యక్తిగతంగా పిలిపించుకుని మాట్లాడతానన్నారు. సభలో ఆవు కథలు చెప్పడం మానేసి, సబ్జెక్ట్‌ను పూర్తిగా సిద్ధం చేసుకుని రావాలని ఆదేశించారు. ఎవరు ఏమి మాట్లాడుతున్నారో తాను నోట్ చేసుకుంటానని చెప్పారు. అసెంబ్లీ జరుగుతున్న రోజుల్లో ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సభ్యులంతా తప్పనిసరిగా సభలో ఉండాలని సూచించారు. తాను కూడా ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి సభ ముగిసే వరకు అసెంబ్లీలో ఉంటానని తెలిపారు.సభలో మాట్లాడేది 5 కోట్ల మంది ప్రజల తరఫుననేనని గుర్తుపెట్టుకోవాలని ఎమ్మెల్యేలకు హితవు పలికారు. అనుకున్న అంశాన్ని 3 నుంచి 7 నిమిషాల్లో స్పష్టంగా వివరించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. రూ.లక్ష కోట్లకు పైగా హైవే పనులు, రూ.90 వేల కోట్లకు పైగా రైల్వే పనులు రాష్ట్రంలో కొనసాగుతున్నాయని తెలిపారు. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.450 కోట్ల నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్, ప్రస్తుతం రూ.54 కోట్ల లాభాల్లోకి రావడం శుభపరిణామమని పేర్కొన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాలను పూర్తిస్థాయిలో రాష్ట్రానికి తీసుకురావాలని సూచించారు.అన్ని మతాలను గౌరవించాలని, భక్తుల సెంటిమెంట్‌ను దెబ్బతీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో మతాల పట్ల గౌరవం లేకపోవడం వల్లే రామతీర్థం సహా అనేక ఆలయాలపై దాడులు జరిగాయని విమర్శించారు. తిరుమల శ్రీవారి లడ్డూ సహా అనేక చోట్ల కల్తీకి పాల్పడ్డారని ఆరోపించారు.ఏపీ శాసనసభ బడ్జెట్ సమావేశాల తొలిరోజున అసెంబ్లీ కమిటీ హాలులో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, 20 నెలల కాలంలో ప్రభుత్వం చేపట్టిన 60 ప్రధాన కార్యక్రమాలు, సాధించిన విజయాల జాబితాను సీఎం వివరించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి:

1. తల్లికి వందనం: రూ.10,090 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ. 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం.
2. స్త్రీ శక్తి: 43.51 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు. రూ.1,532 కోట్లు ఖర్చు.
3. దీపం 2 పథకం: 1.08 కోట్ల కుటుంబాలకు ఏడాదికి ఉచితంగా 3 సిలిండర్ల పంపిణీ. ఇప్పటికి 3.64 కోట్ల సిలిండర్లు అందజేత, రూ.2,891 కోట్లు వ్యయం.
4. అన్నదాత సుఖీభవ: 46.86 లక్షల మంది రైతులకు ఏడాదికి రూ.20 వేల చొప్పున సాయం. రెండు విడతల్లో రూ.6,310 కోట్లు జమ.
5. ఎన్టీఆర్ భరోసా: నెలకు 63 లక్షల మందికి పింఛన్లు. ఇప్పటికి రూ.58,654 కోట్లు వ్యయం.
6. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఎక్కడైనా పింఛను తీసుకునే అవకాశం.
7. మత్స్యకార భరోసా: ఏడాదికి రూ.20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు.
8. నేతన్నలకు ఉచిత విద్యుత్: మరమగ్గాలకు 500, మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్. లక్షకు పైగా కుటుంబాలకు లబ్ధి.
9. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15,000 సాయం. రూ.436 కోట్లు జమ, 2.90 లక్షల మందికి లబ్ధి.
10. అన్న క్యాంటీన్లు: 113 నియోజకవర్గాల్లో 205 క్యాంటీన్ల ద్వారా 7.50 కోట్ల భోజనాలు.
11. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపు, స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్.
12. వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ, అన్ని వర్గాలకు సమన్యాయం.
13. 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 గౌరవ వేతనం.
14. ఇమామ్‌లకు నెలకు రూ.10,000, మౌజన్లకు రూ.5,000 గౌరవ వేతనం.
15. అర్చకులకు వేతనం రూ.15,000కు పెంపు. నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25,000, జూనియర్ లాయర్లకు రూ.10,000 గౌరవ వేతనం.
16. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టుల భర్తీకి తొలి సంతకం.
17. 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకం పూర్తి. స్టైఫండ్ రూ.12,500కు పెంపు.
18. రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు.
19. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు. బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్లు.
20. ప్రతీ నెలా 3వ శనివారం 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర'. చెత్తపన్ను రద్దు.
21. రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు, రూ.3,000 కోట్లతో నూతన రహదారులు.
22. కొత్తగా 25 పారిశ్రామిక పాలసీలు, 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు.
23. విశాఖ సీఐఐ సమ్మిట్‌లో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలకు ఒప్పందాలు.

## ఒక కప్పు టీ కంటే ఎక్కువ తీసుకున్నట్టు నిరూపిస్తే ఏ చర్యకైనా సిద్ధం

ఒక్క విషయంలో చేయవచ్చు. టాటా సన్స్ ఛైర్మన్‌ను కలిసినప్పుడు ఆయన బాంబే హౌస్‌లో ఒక కప్పు టీ ఇచ్చారు. దావోస్‌లో నా పుట్టినరోజున కాగ్నిజెంట్ వారు ఒక కేక్ ఇచ్చారు. అంతకుమించి మేం లాలూచీ పడాల్సిన అవసరం లేదు. ఒక కప్పు టీ కంటే నేను వారి వద్ద ఎక్కువ తీసుకున్నట్లు నిరూపిస్తే ఏ చర్యకైనా సిద్ధం" అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వైసీపీకి సవాల్ విసిరారు. పరిశ్రమలకు భూముల కేటాయింపుల్లో ఎలాంటి అవినీతికి తావులేదని, తమ ప్రభుత్వ ఏకైక లక్ష్యం యువతకు ఉద్యోగాలు కల్పించడమేనని ఆయన స్పష్టం చేశారు. శాసనమండలిలో వైసీపీ సభ్యుల ఆరోపణలకు ఆయన ఈ విధంగా దీటుగా బదులిచ్చారు.

మండలిలో భూ కేటాయింపులపై వాడీవేడి చర్చ

శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో పరిశ్రమలకు 99 పైసలకే భూముల కేటాయింపు అంశంపై వాడీవేడి చర్చ జరిగింది. గత 20 నెలల్లో ప్రభుత్వం కేటాయించిన భూములు, కుదుర్చుకున్న ఒప్పందాలు (ఎంవోయూలు), వాటి ధరల వివరాలపై వైసీపీ సభ్యులు తూమాటి మాధవరావు, వరుదు కల్యాణి, పండుల రవీంద్రబాబు ప్రశ్నలు లేవనెత్తారు. విశాఖలో కోట్ల రూపాయల విలువైన భూములను ప్రైవేటు సంస్థలకు, రియల్ ఎస్టేట్ కంపెనీలకు 99 పైసలకే ఎలా ఇస్తారని వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. ఈ ఆరోపణలపై మంత్రి లోకేశ్ సమగ్రంగా సమాధానమిచ్చారు.

విశ్వసనీయత ఉన్న 5 కంపెనీలకే 99 పైసలకు భూమి

రాష్ట్రంలో కేవలం ఐదు విశ్వసనీయమైన (క్రెడిబులిటీ) కంపెనీలకే 99 పైసలకు భూములు కేటాయించినట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), కాగ్నిజెంట్, ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్, రహేజా, మదర్సన్ ఇంటర్నేషనల్ కంపెనీలకు మాత్రమే ఈ ధరకు భూములు ఇచ్చామన్నారు. ఈ ఐదు కంపెనీల ద్వారా రాష్ట్రంలో సుమారు 65,000 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు రానున్నాయని వివరించారు. ఉదాహరణకు, కాగ్నిజెంట్ మొదట 8,000 ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి, భూమిపూజ సమయంలో ఆ సంఖ్యను 25,000కు పెంచిందని గుర్తుచేశారు.వైసీపీ తీరుపై మంత్రి లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏపీకి పరిశ్రమలు రాకూడదని, పెట్టుబడులను తరిమేయాలనే ఏకైక లక్ష్యంతో వైసీపీ పనిచేస్తోందని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక ఉగ్రవాదం నడిచిందని, అమర్ రాజా వంటి సంస్థను రాష్ట్రం నుంచి తరిమేశారని విమర్శించారు. తాము 17 నెలల్లోనే ఆర్సెలర్ మిట్టల్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థను రాష్ట్రానికి తీసుకొచ్చామని, దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఉత్తరాంధ్రలో రాబోతోందని చెప్పారు. వాస్తవాలు తెలుసుకోకుండా వైసీపీ సభ్యులు సభను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.

హైదరాబాద్ మోడల్‌ను విశాఖలో పునరావృతం చేస్తాం

విశాఖలో బలమైన ఐటీ ఎకోసిస్టమ్ లేదని, దాన్ని నిర్మించడానికే ప్రభుత్వం తక్కువ ధరకు భూములు కేటాయిస్తోందని లోకేశ్ వివరించారు. 1994-2004 మధ్య చంద్రబాబు హైదరాబాద్‌లో ఐఎస్‌బీ, మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్ వంటి సంస్థలకు తక్కువ ధరకే భూములు ఇవ్వడం వల్లే నేడు హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారిందన్నారు. గుజరాత్‌లో టాటా నానో ఫ్యాక్టరీకి అప్పటి సీఎం నరేంద్ర మోదీ 99 పైసలకే భూమి ఇచ్చి మొత్తం ఆటోమొబైల్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో విశాఖను ఐటీ, జీసీసీ హబ్‌గా మార్చాలనేది తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు.చర్చ సందర్భంగా, అడ్రస్ లేని ఉర్సా కంపెనీకి ప్రభుత్వం భూములు కట్టబెట్టాలని చూస్తోందని వైసీపీ సభ్యులు ఆరోపించారు. ఈ ఆరోపణను మంత్రి లోకేశ్ తీవ్రంగా ఖండించారు. తాము కేవలం ఐదు కంపెనీలకే 99 పైసలకు భూములు ఇచ్చామని, ఆరో కంపెనీ అయిన ఉర్సాకు భూములు కేటాయించినట్లు ఆధారాలు బయటపెట్టాలని సవాల్ విసిరారు. నిరూపించలేకపోతే క్షమాపణ చెప్పాలని పట్టుబట్టారు.

## 'అసెంబ్లీలో మన గొంతు వినిపించకూడదని కుట్ర'

పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశమయ్యారు. సభలో అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన మండలి సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే..:అందరూ యుద్ధంలో ఉన్నారు. నా కంటే మీకే ఇంకా బాగా తెలుసు. అందుకే మీరు కూడా బెటర్‌గా పోరాడతారు. మనకు అసెంబ్లీలో బలం తక్కువ. అక్కడ మన గొంతు వినపడకూడదన్న సంకల్పంతో ప్రభుత్వం ఉంది. సభలో ఉన్న ఏకైక ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే. అయినా ప్రధాన ప్రతిపక్షంగా గుర్తింపు ఇవ్వడం లేదు. ఎందుకంటే, మనకు ఆ గుర్తింపును ఇస్తే, విపక్షనేతకు కూడా సీఎంకు ఎంత సమయం ఇస్తారో దాదాపుగా సమయం మాట్లాడే అవకాశం ఇవ్వాల్సి వస్తుంది. అలా ఇవ్వడం ఇష్టం లేదు కాబట్టే, మన పార్టీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా సమస్యలపై గొంతెత్తలేం కాబట్టి, ఇక్కడ మీడియాతో మాట్లాడుతున్నాం. ఆధారాలతో సహా, అన్నీ వివరిస్తున్నాం.కౌన్సిల్‌లో మనకు బలం ఉంది. కాబట్టి మనకు మాట్లాడే అవకాశం వస్తుంది. మనకు మైక్ ఇస్తారు కాబట్టి, ప్రజల సమస్యలను గట్టిగా వినిపించే వీలుంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ మీకు తెలుసు. సబ్జెక్టుల వారీగా పూర్తి అవగాహన పెంచుకొండి. అప్పుడే మనం గట్టిగా మాట్లాడగలం. దేనికైనా మంచి ప్రిపరేషన్ అవసరం. అవగాహన పెంచుకుంటే బాగా మాట్లాడగలుగుతాం. ఏ అంశంపై మాట్లాడినా తగిన ఆధారాలు, సాక్ష్యాలు చూపి మాట్లాడాలి. అప్పుడే మన గొంతు బలంగా పోతుంది.అంబటి రాంబాబు, జోగిరమేష్ ఇళ్లపై దాడులు, విడదల రజిని, బొల్లా బ్రహ్మనాయుడు, భూమన కరుణాకర్‌రెడ్డిపై దాడులు కానీ, కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై అక్రమ కేసులు.. ఇవన్నీ కూడా లడ్డూ వ్యవహారంలో ప్రశ్నించడాన్ని తట్టుకోలేక చంద్రబాబు చేసినవే. చివరకు చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని మనం గుళ్లలో పూజలు చేసినా, చంద్రబాబు తట్టుకోలేకపోతున్నారు. ఏకంగా భౌతిక దాడులు చేస్తున్నారు. ఒక అబద్ధం సృష్టించి, దానికి రెక్కలు కట్టి ప్రచారం చేయడం తొలిసారి చూస్తున్నాం. అసలు కల్తీ నెయ్యి సరఫరాకు, వైయస్సార్‌సీపీకి ఏమాత్రం సంబంధం లేదు.లడ్డూ వ్యవహారానికి సంబంధించిన పరిణామాలు ఒకసారి చూస్తే.. ఈ వ్యవహారంలో ఆరోపణలకు సమాధానం చెప్పాల్సింది చంద్రబాబే. లెంపలేసుకోవాల్సింది చంద్రబాబే. ఒకసారి జరిగిన తీరు చూస్తే, రాష్ట్రంలో మార్చి 16, 2024న ఎన్నికల కోడ్ వస్తే, మే 13న, పోలింగ్ జరిగింది. మే 15న టీటీడీలో నెయ్యి సరఫరాకు సంబంధించిన టెండర్లు ఓకే చేసి, ఏఆర్ డెయిరీకి కాంట్రాక్ట్ ఇచ్చారు. జూన్ 4, ఎన్నికల ఫలితాలు వచ్చాయి, ప్రభుత్వం మారింది. చంద్రబాబు సీఎం అయిన తర్వాతనే నెయ్యి సరఫరా ప్రారంభమైంది. జూన్ 12, 20, 25 జూలై 4న మొత్తం నాలుగు ట్యాంకర్లను ఏఆర్ డెయిరీ సరఫరా చేసింది. అవన్నీ ల్యాబ్ పరీక్షల్లో పాస్ అయ్యాయి.ఆ తర్వాత జూలై 6, 12 తేదీల్లో వచ్చిన నాలుగు ట్యాంకర్లు నెయ్యి నాణ్యత పరీక్షలో ఫెయిల్ కావడంతో వెనక్కి పంపారు. జూలై 23న ల్యాబ్ రిపోర్టు రావడంతో, జూలై 25న నాలుగు ట్యాంకర్లను వెనక్కు పంపించారు. అయితే ఆ ట్యాంకర్లను జూలై 27న శ్రీకాళహస్తిలో వైష్ణవి డెయిరీకి సమీపంలో పార్క్ చేశారు. ఆ తర్వాత అవే ట్యాంకర్లు మరో డెయిరీ పేరుతో ఆగస్టు, సెప్టెంబరులో తిరిగి టీటీడీకి పంపారు. అలా వచ్చిన నెయ్యిని వాడారని, సీబీఐ ఛార్జ్‌షీట్‌లో కూడా రాసింది.వెనక్కి పంపిన ట్యాంకర్లు తిరిగి టీటీడీలోకి వస్తే, జరిగిన పరిణామాలు, జరిగిన తేదీలు చూస్తే మొత్తం ఇవన్నీకూడా చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాతనే జరిగాయి. మరి సమాధానం చెప్పాల్సింది చంద్రబాబే కదా? నిజానికి 2014--19 మధ్య ప్రీమియర్ డెయిరీ నెయ్యి సరఫరా చేసింది.

## పాత గణాంకాలతో వైసీపీ పేటీఎం బ్యాచ్‌లు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయి

చేస్తున్నాయని మండిపడ్డారు. గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలోనే రాష్ట్ర రైతాంగం తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయిందని తెలిపారు.ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు స్పందిస్తూ, "2019-24 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో రైతు కుటుంబం సగటు అప్పు రూ. 2.45 లక్షలకు చేరింది. దీంతో దేశంలోనే అత్యధిక రైతు రుణాలున్న రాష్ట్రంగా ఏపీ నిలిచింది. అంతేకాకుండా, ఎన్సీఆర్బీ లెక్కల ప్రకారం గత ఐదేళ్లలో రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం నిరంతరం టాప్-3లోనే ఉంది. ఈ వాస్తవాలను కప్పిపుచ్చి వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది" అని విమర్శించారు.కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో పీఎం-ప్రణామ్ పథకం కింద రూ. 216 కోట్లు, 'పర్ డ్రాప్ మోర్ క్రాప్' కింద రూ. 695 కోట్లు సాధించారని తెలిపారు. కొబ్బరి రైతులను ఆదుకునేందుకు రూ. 200 కోట్లతో ప్రాసెసింగ్ పార్కులు, కర్ణాటక తరహాలో ఆధునిక మార్కెట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.గత ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను గాలికొదిలేసి, పోలవరం డయాఫ్రమ్ వాల్‌ను ధ్వంసం చేసిందని అచ్చెన్నాయుడు ఆరోపించారు. చంద్రబాబు నాయకత్వంలో మళ్లీ వ్యవసాయాన్ని పండగలా మారుస్తామని, 'అన్నదాత సుఖీభవ' నినాదంతో ప్రతి రైతుకు భరోసా కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇప్పటికైనా అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని వైసీపీకి హితవు పలికారు.వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ శాసనమండలిని శాసించాలని చూడటం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శించారు. గురువారం మండలిలో రాష్ట్ర అభివృద్ధిపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుపై వైసీపీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల పాలనలో ఒక్క కంపెనీని కూడా తీసుకురాలేకపోయిన వైసీపీ నేతలు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం పరిశ్రమలు తీసుకొస్తుంటే బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు.పరిశ్రమలకు భూములే ఇవ్వకపోతే కంపెనీలు ఎలా వస్తాయని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. మంత్రి నారా లోకేశ్ గణాంకాలతో సహా సమాధానం ఇస్తుంటే, వినే ఓపిక లేక వైసీపీ సభ్యులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు.మన దేశానికి వస్తున్న ప్రతి వంద రూపాయల పెట్టుబడిలో 26 రూపాయలు ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని, ఇదే తమ కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అచ్చెన్నాయుడు తెలిపారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలన్నా, రాష్ట్ర యువతకు ఉద్యోగాలు రావాలన్నా పరిశ్రమల స్థాపన అత్యవసరమని స్పష్టం చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే, భవిష్యత్తులో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన వైసీపీ నేతలను హెచ్చరించారు.. ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో జరిగిన పోలింగ్ సరళిని పరిశీలిస్తే సుమారు 90 శాతం స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యం సాధించబోతోందని ఆయన కీలక జోస్యం చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ప్రజా పాలన ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పట్టణ ఓటర్లు పట్టం కట్టారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

## కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను పూర్తిగా విస్మరించింది

పాలనపై విజన్ గానీ, విజ్ఞత గానీ లేవని, సుపరిపాలన, సమతూకం మచ్చుకైనా కనిపించడం లేదని దుయ్యబట్టారు.సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అయ్యాయని షర్మిల విమర్శించారు. రూ. 33 వేల కోట్లతో వాటిని అమలు చేస్తున్నామని చెప్పడం పూర్తిగా బూటకమని అన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేలు ఇస్తామన్న నిరుద్యోగ భృతి హామీ అడ్రస్ లేకుండా పోయిందని, తల్లికి వందనం కింద 20 లక్షల మంది విద్యార్థులను, అన్నదాత సుఖీభవ కింద 40 లక్షల మంది రైతులను మోసం చేశారని ఆరోపించారు. మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చారని, గోడ క్యాలెండర్లు మారుతున్నా జాబ్ క్యాలెండర్ మాత్రం రావడం లేదని విమర్శించారు. కోటి మంది మహిళలకు నెలకు రూ. 1500 ఇచ్చే ఆడబిడ్డ పథకానికి దిక్కులేదని, కానీ 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా మారుస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41.15 మీటర్లకు తగ్గించి దానిలో జీవం తీశారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. సంజీవని లాంటి ఆరోగ్యశ్రీని యూనివర్సల్ హెల్త్ పాలసీ పేరుతో చంపేశారని, 1.43 కోట్ల కుటుంబాలకు వైద్యాన్ని అందని ద్రాక్ష చేశారని మండిపడ్డారు. రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు అనేవి అభూత కల్పనలని కొట్టిపారేశారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత అంటూ డ్రామాలు ఆడుతున్నారే తప్ప చేతల్లో అది కనిపించడం లేదని అన్నారు. కిలో రూపాయికి టమాటో, ఉల్లి అమ్ముకుంటున్న రైతులను పట్టించుకోకుండా, మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా ఆదుకున్నామని చెప్పడం దారుణమని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్ వైఖరిపైనా షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలు ఓట్లేసి గెలిపించింది ఒక్కరోజు మురిపెం కోసం కాదని, మైకు ఇస్తేనే మాట్లాడతా అని మారం చేయడానికి అసెంబ్లీకి పంపలేదని అన్నారు. జగన్ తన సొంత అజెండాను పక్కనపెట్టి, ప్రజా అజెండాతో సభకు వెళ్లి అధికార పక్షాన్ని నిలదీయాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై, హామీలపై సభావేదికగా పోరాడాలని సూచించారు. శాసనసభకు వెళ్లే దమ్ము, ధైర్యం లేకుంటే జగన్ తన ఎమ్మెల్యేలతో సహా రాజీనామా చేయాలని షర్మిల సవాల్ విసిరారు.రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, ప్రతిపక్ష వైసీపీ ఎమ్మెల్యేలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి(రా ష్ట్రఘ్‌ఆఇఅశ్రీ) తీవ్ర విమర్శలు చేశారు.అసెంబ్లీ వేదికగా గవర్నర్ చేసిన ప్రసంగంపై ఆమె స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ పెట్టారు. "గవర్నర్ బడ్జెట్ ప్రసంగం అంతా డొల్ల. రాష్ట్ర అభివృద్ధిపై దశ – దిశ లేదు. అంతా అవాస్తవాలు.. కల్పితాలు. ఎన్నికల మేనిఫెస్టోకు మెరుగులద్ది చదివినట్లుంది. 19 నెలల పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం. పాలన తీరుపై గవర్నర్‌తో చెప్పించినవి పచ్చి అబద్ధాలు. పునర్:నిర్మాణం పేరుతో ఇంకా పబ్బం గడపడం తప్పా ప్రసంగంలో కొత్తదనం లేదు. కూటమి ప్రభుత్వానికి విజన్ లేదు.. విజ్ఞం లేదు. సుపరిపాలన లేదు.. సమతూకం అంతకన్నా లేదు.కూటమి సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాఫ్. 33 వేల కోట్లతో సూపర్ సిక్స్ అమలు చేస్తున్నామనేది బూటకం. నిరుద్యోగులకు నెలకు 3 వేలు ఇస్తామని చెప్పిన నిరుద్యోగ భృతి హామీ పత్తాకు లేదు. అన్నదాత సుఖీభవ కింద 40 లక్షల మంది రైతులకు టోకరా పెట్టారు. తల్లికి వందనం కింద 20 లక్షల మంది బిడ్డలకు మోసం చేశారు. మెగా డీఎస్సీని దగా డీఎస్సీ చేశారు. గోడ క్యాలెండర్లు మారుతున్నా జాబ్ క్యాలెండర్ మాత్రం రాదు. కోటి మంది మహిళలకు నెలకు 15 వందలు ఇచ్చే ఆడబిడ్డ పథకానికి దిక్కులేదు.. కానీ 5 లక్షల మంది మహిళలను పారిశ్రామిక వేత్తలను చేస్తున్నామని చెప్పడం పూర్తిగా హాస్యాస్పదం.P4 తో పేదరికం అరికట్టడం అనేది పచ్చి మోసం. 13 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు అంతా అభూత కల్పన. యూనివర్సల్ హెల్త్ పాలసీ పేరుతో సంజీవని లాంటి ఆరోగ్యశ్రీని చంపారు. 1.43 కోట్ల కుటుంబాలకు వైద్యం అందని ద్రాక్ష చేశారు. పెండింగ్ ప్రాజెక్టులపై కూటమి ప్రభుత్వానికి సైతం పట్టింపు లేదు కానీ.. రాష్ట్రానికి గుదిబండలా మారే పోలవరం – నల్లమలసాగర్‌పై అమిత ప్రేమ చూపిస్తున్నారు.

# రద్దు చేసిన జర్నలిస్టుల హక్కుల చట్టాలను పునరుద్ధరించాలి

సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలిపిన ఏపీడబ్ల్యూజేఎఫ్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ వైఖరిని ఖండించిన నగర అధ్యక్షుడు ఎం శివశంకర్, సీనియర్ నాయకులు టీజీ ప్రసాద్



**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 12, (సీమకిరణం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన జర్నలిస్టు చట్టాలను వెంటనే పునరుద్ధరించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షుడు ఎం శివశంకర్, సీనియర్ నాయకులు టీజీ ప్రసాద్ డిమాండ్ డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నగర కార్యదర్శి ఎర్రమల అధ్యక్షతన లేబర్ కోడ్ల రద్దు కోసం దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఏపీడబ్ల్యూజేఎఫ్ మద్దతు తెలిపింది. జిల్లా పరిషత్ నుంచి కలెక్టరేట్ వరకు కార్మిక, ఉద్యోగ, పెన్షనర్లు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని నిరసన వ్యక్తం చేసింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ .. కేంద్ర ప్రభుత్వం రద్దుచేసిన 44 కార్మిక చట్టాల్లో జర్నలిస్టులకు సంబంధించి వర్కింగ్ జర్నలిస్టుల చట్టం 1955, వేతనాల చెల్లింపు చట్టం 1958 ఉన్నాయన్నారు. వీటిని తక్షణమే పునరుద్ధరించాలని కోరారు. కార్మికుల గొంతు నొక్కడంలో భాగంగా జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. జర్నలిస్టులకు సరైన వేతనాలు ఇచ్చేలా చట్టం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టులకు రక్షణ కల్పించడంలో వైఫల్యం చెందాయన్నారు. అందువల్ల జర్నలిస్టులకు రక్షణ చట్టం తేవాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సునీల్ కుమార్, చంద్రమోహన్, ప్రజాశక్తి చంద్రయ్య పాల్గొన్నారు.

# సమ్మెకు ఏపీయూడబ్ల్యూజే మద్దతు...




**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 12, (సీమకిరణం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం పాత కార్మిక చట్టాలను రద్దు చేస్తూ.. కొత్తగా తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ, కార్మిక సంఘాలు చేపట్టిన దేశవ్యాప్త సమ్మెకు ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే)మద్దతు పలికింది. గురువారం జిల్లా పరిషత్ నుంచి కలెక్టరేట్ వరకు జరిగిన ర్యాలీలో పాల్గొనడంతో పాటు కలెక్టరేట్ ముందు జరిగిన ధర్నాలో కూడా నేతలు పాల్గొనడం జరిగింది. కొత్తగా తీసుకువచ్చిన లేబర్ కోడ్ల వల్ల జర్నలిస్ట ఉనికి ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. ప్రధానంగా మాజీతీయా వేజ్ బోర్డు




అమలు అటకెక్కే ప్రమాదం ఉందన్నారు. అలాగే ఉద్యోగ భద్రత గాల్లో దీపంగా మరే అవకాశం ఉందన్నారు. అలాగే జర్నలిస్టు యూనియన్ స్వరం కూడా మూగబోయే ప్రమాదం ఉందన్నారు. మొత్తం మీద జర్నలిస్టుల హక్కులు కాలరాసే విధంగా నాలుగు కోడ్లు ఉన్నాయన్నారు. కనుక కేంద్ర వెంటనే స్పందించి నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ చేయాలని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీ కొండప్ప, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమ్మెకు మద్దతు పలికిన వారిలో యూనియన్ నాయకులు శివ, హరి కృష్ణ తదితరులు ఉన్నారు.

# లారీ మరియు ట్రక్ డ్రైవర్లకు ఉచిత ఆరోగ్య, కంటి పరీక్షలు



**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 12, (సీమకిరణం న్యూస్) :** రాయలసీమ ఎక్స్‌ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో, రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా "మేకింగ్ ది డిఫరెన్స్" ఎన్జీఓతో కలిసి కర్నూలు లారీ ఓనర్స్ అసోసియేషన్‌లో లారీ డ్రైవర్లు, ట్రక్ డ్రైవర్లు మరియు క్లీనర్లకు ఉచిత ఆరోగ్య మరియు కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ ఎంవీఐ రవీంద్ర కుమార్, ఎంవీఐ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. సుమారు 200 మంది డ్రైవర్లకు సాధారణ ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమమని, డ్రైవర్లు ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కోరారు. రాయలసీమ ఎక్స్‌ప్రెస్ వే ప్రాజెక్టు హెడ్ మదన్మోహన్ వంగర మాట్లాడుతూ డ్రైవర్ల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి డ్రైవర్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఎలాంటి ప్రమాదం జరిగినా 1033 హెల్ప్‌లైన్ నంబర్‌ను వినియోగించుకోవాలని, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కర్నూల్ నుంచి కడప వరకు ఉన్న హైవేలో రెండు రెస్ట్ ఏరియాలు, నాలుగు ట్రక్ లే-బైలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డ్రైవర్లు అలసటగా అనిపించినప్పుడు వాహనాలను అక్కడ పార్క్ చేసి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. రెస్ట్ ఏరియాలు మరియు ట్రక్ లే-బై లొకేషన్లకు సంబంధించిన క్యూఆర్ కోడ్ కరపత్రాలను కూడా ముద్రించి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

# ఎర్ర పట్టి తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టీ. కృష్ణ

అక్రమంగా రియల్ ఎస్టేట్ వెంచర్ కి ఎర్ర మట్టి తరలింపు చర్యలు తీసుకోవాలి : సిపిఐ





**వెల్దుర్తి, ఫిబ్రవరి 12, (సీమకిరణం న్యూస్):** అక్రమంగా ఎర్ర పట్టి తరలింపు వెల్దుర్తి మండలంలోని సూదేపల్లె గ్రామ పరిధిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న అక్రమంగా ఎర్రమట్టి తరలింపు కు ఎలాంటి పర్మిషన్ లేకుండా రాత్రుల పూట ఎర్ర మట్టి రియల్ ఎస్టేట్ వెంచర్ కి తరలింపు చేస్తున్నారని సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టీ. కృష్ణ తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వము నల్లబట్టి రైతులకు తోలుకోమని పర్మిషన్ ఇస్తే కొంతమంది అక్రమ దారులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ వెంచర్లకి తరలిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్న కూడా అధికారులు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ రెవెన్యూ డిపార్ట్మెంటు నిద్రమత్తులో ఉంటూ పట్టించుకోకపోవడం చాలా సిగ్గుచేటని వారన్నారు. తక్షణమే ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఎర్ర పట్టి తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు.

# వెల్దుర్తి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె విజయవంతం





ఏఐటీయూసీ & సిఐటియు

**వెల్దుర్తి, ఫిబ్రవరి 12, (సీమకిరణం న్యూస్):** కేంద్ర రాష్ట్ర ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా వ్యతిరేకిస్తూ గురువారం సమ్మెకు పిలుపు ఇచ్చారు. అందులో భాగంగా వెల్దుర్తి ఏఐటీయూసీ సీనియర్ నాయకుడు యేసయ్య సిఐటియు నాయకుడు రాజు ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ సర్కిల్ నుండి పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి భవన నిర్మాణ జిల్లా అధ్యక్షుడు నాగమద్దయ్య మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లు దేశంలో ఉన్న కార్మిక కర్షకులను అణిచి వేయడానికి ప్రవేశపెట్టినవి కార్మికులు ఎలాంటి ధర్నాలు చేయకుండగా పెత్తందారుల ఎలా చెప్తే అలా వినాలి అనే విధంగా ఉన్నాయని అందువలన దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఈ సమ్మెకు పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. మన కార్మిక సంఘాలు తిరిగి మన హక్కులు పోరాడే వరకు ఈ పోరాటం ఆగదు అని భవన నిర్మాణ జిల్లా అధ్యక్షుడు తెలిపారు. సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్ గిరి మాట్లాడుతూ ఉచిత బస్సు ఏర్పాటు చేయడం వల్ల ఆటో కార్మికులకు లోటు ఏర్పడింది అందుకు ఆటో యూనియన్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి తగిన ప్రత్యాయం చూపించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఆశా వర్కర్లను అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు కర్నూలు జిల్లా సభ్యుడు గురు శేఖర్ మాట్లాడుతూ దేశంలో ప్రవేశపెట్టిన లేబర్ కోడ్లు కార్మికులకు అణిచివేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం చూస్తుంది తిరిగి మా హక్కులు సాధించేవరకు పోరాటానికి సిద్ధంగా ఉన్నామని భవన నిర్మాణం కార్మిక సంక్షేమ బోర్డు వచ్చిన నిధులను భవన కార్మికులకు ఉపయోగించాలన్నారు. విధి విక్రయదారుల ఉన్న సమస్యలు ప్రభుత్వం వెంటనే గుర్తించి వారికి ప్రభుత్వ రుణాలు ఇవ్వవలసిందిగా గురు శేఖర్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షుడు బి మాధవస్వామి కోకిలనాగరాజు దేవరాజు సుధాకర్ చంద్రశేఖర అప్ప బాలు. రాజు భవన నిర్మాణ కార్యదర్శి రామాంజనేయులు. చిన్న వ్యాపారస్తుల సంఘం నాయకులు కే రామాంజనేయులు, అనిల్, ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్ కర్నూల్ స్టాండ్ వెల్దుర్తి మినీ ఆటో స్టాండ్ రత్నపల్లె పుల్లగుమ్మి బోయినపల్లె కర్నూలు బొమ్మిరెడ్డి పల్లె పుల్లగుమ్మి కృష్ణగిరి చెరుకులపాడు వివిధ ఆటో స్టాండ్ కార్మికులు ఏఐటీయూసీ నాయకులు . సిఐటియు నాయకులు మండల కార్యదర్శి రాజు హమాలి మారన్న మహేష్ ఆశా వర్కర్స్ అలివేలు గీత చంద్రకళ మొదలగు కార్మికులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# ఇళ్లలో చోరీకి పాల్పడుతున్న దొంగలు అరెస్ట్

హైదరాబాద్ నగరానికి చెందిన ఇద్దరు నిందితుల నుండి 7 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం

**కర్నూలు క్రైమ్, ఫిబ్రవరి 12, (సీమకిరణం న్యూస్):** కర్నూలు పట్టణంలోని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంతోష్ నగర్ లో నివాసం ఉంటున్న ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేసేటువంటి మద్దిలేటి అను అతని ఇంటిలో జనవరి 29న పగలు సుమారు 12 గంటల ప్రాంతంలో ఇంటికన్నం దొంగతనం జరిగింది. అందులో సుమారు 13 తులాల బంగారు ఆభరణాలని దొంగతనం చేసి ఇంట్లో నుండి బయటికి వచ్చే క్రమంలో గమనించి అడ్డొచ్చిన మద్దిలేటి భార్య లక్ష్మీదేవి, ఆమె కూతురిని గట్టిగా నెట్టేసి మోటార్ సైకిల్ లో పారిపోయినట్టు వచ్చిన ఫిర్యాదు పైన కేసు నమోదు చేసుకొని ఫిర్యాది భార్యకి గాయమైనదని, ఎట్టి పరిస్థితులలో కేసును ఛేధిశీచాలనీ, కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ గారి ఆదేశాల మేరకు కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ గారి ఆధ్వర్యంలో 4 టౌన్ ఇన్స్పెక్టర్ విక్రమ సింహ, ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి, కానిస్టేబుల్ మురళీధర్ మరియు లక్ష్మీనారాయణ ప్రత్యేక బృందంగా ఏర్పడి సీసీటీవీ ఫుటేజ్ లను కర్నూలు నుంచి షాద్ నగర్ వరకు క్షుణ్ణంగా పరిశీలించి, ఇతర రాష్ట్రాల పోలీసు అధికారులతో సదురు సమాచారాన్ని పంచుకొని దొంగతనానికి పాల్పడిన నిందితులు మారెడ్ పల్లి నివాసి



అయినా రఘు మరియు సికింద్రాబాద్ నివాసి అయినా టమాటార్ శివా సింగ్ గా గుర్తించి వారి యొక్క కదలికలపై నిఘా ఉంచి గురువారం మునగాల పాడు గ్రామ శివారులోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ సమీపాన గల బంజారా హిల్స్ వెంచర్ నందు ఉదయం సుమారు 9 గంటలకు వారిద్దరిని అరెస్టు చేసి వారి నుండి దొంగతనం చేసిన సుమారు 7 తులాల బంగారు ఆభరణాలను, నేరానికి ఉపయోగించిన టీవీఎస్ యన్ టార్క్ మోటార్ సైకిల్ ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇందులో ప్రధాన ముద్దాయి అయినటువంటి సికింద్రాబాద్కు చెందిన టమటర్ శివా సింగ్ పైన గోపాలపురం పోలీస్ స్టేషన్, తుకారాం గేట్, చిలకలగూడ, మేడిపల్లి, హయత్ నగర్, అంబర్పేట ఘట్కేసర్, జవహర్ నగర్ గాంధీనగర్, బాలనగర్ మారేడ్పల్లి సుల్తాన్ బజార్ పేట్ బషీర్బాగ్ మొదలగు పోలీస్ స్టేషన్లో 28 కి పైగా అతని మీద ఇంటికన్నపు దొంగతనాల కేసులు కలవు. అదేవిధంగా మరొక నిందితుడైన బిజినమైన రఘు పైన 15 కు పైగా దొంగతం కేసులు కలవు. 2021 వ సంవత్సరం లో శివా సింగ్ ఓనా సంవత్సరం పాటు పీడీ యాక్ట్ పై చంచల గూడ జైలు నందు ఖైదు చేయబడ్డాడు. కర్నూల్ నాలుగో పట్టణ సిఐ విక్రమ సింహ మాట్లాడుతూ బంగారు ధరలు పెరుగుతున్న దృష్ట్యా మరింత జాగ్రత్తగా ఉండాలని , దయచేసి విలువైన వస్తువులను బ్యాంకు లాకర్ లలో భద్ర పరచుకోవాలని కర్నూల్ పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# డోన్ పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె విజయవంతం









**డోన్ టౌన్, ఫిబ్రవరి 12,(సీమ కిరణం న్యూస్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ఉద్యోగ ఉపాధ్యాయ రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక హక్కులు కాల రాసే లేబర్ కోడ్ ల రద్దు కొరకు అఖిల భారత ట్రేడ్ యూనియన్ లు సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా డోన్ పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె విజయవంతంగా జరిగింది.గురువారం స్థానిక కొండపేటలోని సిఐటియు మోటార్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం నుండి వందలాది మంది కార్మికులు బేతంచెర్ల సర్కిల్ రైల్వే గేట్లు పాత బస్టాండ్ గాంధీ సర్కిల్ మీదుగా ఎమ్మార్వో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బి.మాణిక్యం శెట్టి,టి.శివరాం, సీనియర్ నాయకులుజి. కొండయ్య, పి.రామాంజనేయులు, సిఐటియు మండల కో కన్వీనర్ బి.నాగమద్దయ్య,పట్టణ ఉపాధ్యక్షులు నక్కీ శ్రీకాంత్, సిఐటియు ప్యాపిలి మండల కార్యదర్శి ఎస్.ఏ.చిన్న రెహమాన్, యుటిఎఫ్ నాయకులు బి.వై.సుబ్బరాయుడు,జిరామమూర్తి,అబ్దుల్ లతీఫ్,ఆశా నాయకురాలు బి.వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు. అక్కడ జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ నాలుగు లేబర్‌కోడ్‌ల అమలు పేరుతో ఇప్పటి వరకు ఉన్న కార్మిక చట్టాల రక్షణ కవచాన్ని ఛేదించడానికి నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సిద్ధమైందని ఎన్నో పోరాటాలు, త్యాగాలతో కార్మిక వర్గం రక్తం చిందించి సాధించుకున్న హక్కులపై కార్పొరేట్లకు లాభాలను దోచిపెట్టడమే లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ కనుసన్నలలోని కేంద్ర ప్రభుత్వం దాడి చేస్తున్నదన్నారు.ఇది యూనియన్ల ఏర్పాటుకు అడ్డంకులు,సమ్మె హక్కుపై ఆంక్షలు,శాశ్వత ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్టు,గిగ్ పనులు,భద్రతా చర్యలకు తూట్లు పొడవడం తదితర చర్యలతో తెచ్చిన లేబర్‌కోడ్లు దేశ వ్యాప్తంగా కార్మికుల జీవితాలకు ప్రమాద ఘంటికలుమోగించాయన్నారు.అందుకే కార్మిక వర్గం మనుగడ సాగించాలంటే లేబర్ కోడ్‌ల రద్దు తప్ప మరో మార్గం లేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విడినాడాలని లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని,కార్మికులు పోరాడి సాధించుకున్న పాత కార్మిక చట్టాలనే అమలు చేయాలని, విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని,గ్రామీణ పేదల ఉపాధి హక్కును దిగమింగిన కేంద్రం తీరు గర్హనీయమని మహాత్మా గాంధీ పేరుని తొలగించడం హేయమైన చర్య అని దానిని యథాతతంగా పునరుద్ధరించాలని,ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,కనీస వేతనం 26,000 ఇవ్వాలని,స్కీం వర్కర్లను కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని,రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని,సిపిఎస్ రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని,ప్రభుత్వ సంస్థల విక్రయాలను ఆపాలని,బ్యాంకు ఉద్యోగులకు వారంలో ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్పొరేటు-మతతత్వ కూటమి ప్రభుత్వాలు సాగిస్తున్న ప్రజా కంటక పాలనకు వ్యతిరేకంగా కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులతో సహా సమస్త శ్రమజీవులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావలసిన సమయం ఆసన్నమైందన్నారు. కేజీబీవీ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులుయు. శ్రీనివాసులు, సూరన్న, మహేష్,ప్రైవేట్ స్కూల్ బస్సు వర్కర్స్ యూనియన్ నాయకులుమద్దిలేటి, మహేష్, నాగరాజు,శివలింగస్వామి,ధనుంజయ గౌడు,రంగస్వామి,అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలుసుమలత,మున్సిపల్ యూనియన్ నాయకులు ఆవులయ్య,హైమారావుఏసు రత్నం,చిన్న మల్కాపురం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు రాముడు,ప్యాపిలి సిఐటియు మండల అధ్యక్షులు రామాంజనేయులు,సహాయ కార్యదర్శి జలదుర్గం శ్రీనివాసులు, జలదుర్గం పి హెచ్ సి ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు గార్లదిన్నె లక్ష్మీదేవి,రామకృష్ణాపురం కృష్ణవేణి,ఐద్వా నాయకురాలు షమీం బేగం,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కి హరి తదితరులు పాల్గొన్నారు.

# కోవా బన్ - కంటతడి - సమాధానం లేని ప్రశ్నలు

**కర్నూలు వైద్యం, ఫిబ్రవరి 12, (సీమకిరణం న్యూస్):** అతని చూపులో అసహాయత, వ్యాపారం పోతుందేమోనని భయం, పదిమంది చుట్టు ముట్టి ప్రశ్నలు అడుగుతూ ఉంటే స్పందించలేని అమాయకత్వం, కళ్ళ గుడ్లలో నీళ్లు బయటికి రాకుండా ఆ బన్ను తింటున్న దృశ్యం నెటిజన్ లను వెంటాడుతుంది.. అతను ఏడవకుండానే కళ్ళలో నీళ్లు బయటకు రాకుండానే ఎంతోమంది నెటిజనుల కళ్ళల్లో నీళ్లు తెప్పించాడు.. ఈ మధ్యకాలంలో ఈ విధంగా సామాన్య ప్రజలు విరుచుకు పడడం మొదటి సారి చూస్తున్నాము.. మేడారం జాతరలో పది రూపాయలకే కోవాబన్ ఎలా అమ్ముతున్నావు? లీటర్ పాలు 80 రూపాయలు అయితే అని ప్రశ్న.. బజారులో బన్ను కొనుక్కొని ఇంటి దగ్గర కోవా చేసుకుని మేము వ్యాపారం చేసుకుంటాము బ్రతకడానికి ఇక్కడికి వచ్చాము అని అతని సమాధానం.. ఎంతోమంది పిల్లలు తింటారు వాళ్ళని చంపడానికే ఇక్కడికి వచ్చావా? మీ పిల్లలకు పెడతావా? అని శరసంధానం.. మా పిల్లలకు కూడా పెడతాను మేడం మేము ఇక్కడికి బ్రతకడానికి వచ్చాము.. అయితే నీ ఆధార్ కార్డు చూపించు.. చెట్టుకు కట్టేయండి.. పోలీసులను పిలవండి.. అంటూ తలో మాటతో గందరగోళం... అనూహ్యమైన పరిమాణానికి భయపడి పోయిన ఓ సాధారణ కోవా బన్ను వ్యాపారి.. ఇంతలో నువ్వు తింటావా ఏమన్నా అని ప్రశ్న? నేను కూడా అప్పుడప్పుడు తింటాను మేడం అని సమాధానం.. అప్పుడప్పుడు కాదు అని గద్దింపు.. వెంటనే దానికి సమాధానంగా ఓ బన్ను తీసుకొని గుడ్లలో నీళ్లు కుక్కుకొని తినడం మొదలుపెట్టాడు.. అంతటితో ఆగకుండా ఎందుకు గాభర పడుతున్నావు అని మరల ప్రశ్న.. ఇక దానికి అతను సమాధానం ఇవ్వలేదు అతని కళ్ళే అతని సమాధానం .. అతని నిర్దోషిస్తానికి రుజువు.. ఆ కళ్ళలో సమాజాన్ని ప్రశ్నిస్తున్న అనేక ప్రశ్నలు? రోజుకు కేజీ కోవా బన్ను 50 అమ్మితే అతనికి వచ్చేది 500 అందులో లాభం 100 రూపాయలు.. ఓ 10 కేజీలు అమ్మితే వెయ్యి రూపాయలు పొద్దున నుంచి సాయంత్రం వరకు సంపాదిస్తాడు.. అలా పది రోజులు జాతరలో కష్టపడితే ఓ పదివేలు సంపాదించవచ్చు.. దానికోసం రేయి పగలు కష్టపడాలి అంతేకాకుండా దానికోసం ఇంటికాడ ఎన్నో సమస్యలతో ఎదురుచూస్తున్న భార్యా పిల్లలు.. ఎలాగోలాగా వ్యాపారం చేస్తూ భవసాగరాన్ని ఈదాల్సిందే కదా?.. ఆకలి చాలా చెడ్డది.. ఇలాంటి నిస్సహాయతలోనించే మనుషులలో తెగింపు వస్తుంది.. ఇలా కష్టపడి కూడా బ్రతకనీయకుంటే తెగిస్తారు.. ఆ చిరు వ్యాపారి కళ్ళలో ప్రశ్నించిన ప్రశ్నకు నెటిజనులు భగ్గుమన్నారు.. ఇంకా మనుషులలో మానవత్వం ఉంది పేదవాని వైపే ప్రజలు ఉన్నారు అని నిరూపించారు.. అతడి కళ్ళలో కన్నీటి చుక్కలు బయటికి రాలేదు కానీ నెటిజన్ల కళ్ళలో ఇంకా కన్నీటి చుక్కలు ఉన్నాయి అవి ఇంకి




పోలేదు అప్పుడప్పుడు బయటికి వస్తాయి.. అని నిరూపించాయి.. ఇంతకు అతను చేసిన తప్పేంటి? పది రూపాయలకే కోవా బన్ను అమ్మడమా? అంతకుమించి అతని పేరు... వలి...అనా? డాక్టర్ చింతా ప్రభాకర్ రెడ్డి మీా వీజష్ట్ర గుండె మరియు ఊపిరితిత్తుల శస్త్రచికిత్స నిపుణులు కర్నూలు

# సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు



తప్పుడు ప్రచారాలను, వదంతులను ఎవరు నమ్మవద్దు

కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్

**కర్నూలు క్రైమ్ ఫిబ్రవరి 12, (సీమకిరణం న్యూస్):** కర్నూలు పట్టణంలోని స్థానిక బి. క్యాంపులో పిల్లలను తీసుకెళ్ళే వాడు దొరికాడు అని సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలను చూసి ప్రజలు బయపడాల్సిన పని లేదని కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ తెలిపారు. అతడు ఒరిస్సాకు చెందిన మతిస్థిమితం లేని వ్యక్తిగా కర్నూలు త్రీ టౌన్ పోలీసులు గుర్తు చేసి వారి కుటుంబసభ్యులకు అప్పగించారు. సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు సమాచారం చూసి ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా ఉండాలని కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైన ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తే వారి మీద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సీమకిరణం
కర్నూలు నంద్యాల
తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com



# సైన్స్ ఫెయిర్‌లో చిచ్చర పిడుగుల మెరుపులు







విద్యార్థుల ప్రతిభకు ఫిదా అయిన అతిథులు!

వ్యవసాయం నుండి టెక్నాలజీ వరకు అన్ని రంగాల్లోనూ

అదరగొట్టిన నారాయణ స్కూల్ విద్యార్థులు

**నంద్యాల ప్రతినిధి , ఫిబ్రవరి 12, (సీమకిరణం న్యూస్):** నారాయణ పాండే హై స్కూల్ ఎన్జీవోస్ కాలనీ నందు స్పార్క్ ఎడ్యుకేషనల్ సైన్స్ ఫెయిర్ ఘనంగా నిర్వహించారు. నారాయణ పాఠశాల డైరెక్టర్ డాక్టర్ యాకూబ్ కరెస్పాండెంట్ ఇషాక్ వలి ఆధ్వర్యంలో ఘనంగా సైన్స్ వేర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్ హుస్సేన్ భాష అపుస్మా డిస్టిక్ ప్రెసిడెంట్ బిజ్జం సుబ్బారెడ్డి అపుస్మా డిస్టిక్ ట్రెజరీ ఎస్ హుస్సేన్ భాష ( సాయి వాణి స్కూల్) పాల్గొనడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్నటువంటి అతిథి అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్ హుస్సేన్ భాష మాట్లాడుతూ విద్యార్థులు నిర్వహించినటువంటి ప్రాజెక్టు వర్క్ లో వీక్షించారు. ఈ ప్రాజెక్టు వర్క్ ప్రాజెక్ట్ విద్య వైద్యం ఆధ్యాత్మిక టెక్నాలజీ పర్యావరణ వ్యవసాయానికి సంబంధించిన ఎన్నో రకాలైన ప్రాజెక్టులను విద్యార్థులు చేశారు. ఈ ప్రాజెక్టు వీక్షించినటువంటి అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చూసి మంత్రం ముగ్దలు అయి విద్యార్థులకు 10,000 రూపాయల బహుమతి. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ వి యాకుబ్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రకాల రంగాలకు సంబంధించినటువంటి ప్రాజెక్టులను వీక్షించి విద్యార్థుల ప్రాజెక్టులో సహకరించినటువంటి ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అనంతరం విద్యార్థులు విద్యార్థులకు ప్రశంశా పత్రాన్ని మరియు మెడల్స్ బహుమతిగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వికాస్ పాఠశాల కరస్పాండెంట్ వలి నలంద కా రెస్పాండెంట్ ఉత్తేజ్ నవభారత్ పాఠశాల మోహిన్ జీవిఆర్ అభ్యుదయ స్కూల్ కరెస్పాండెంట్ హుస్సేన్ వలి మరియు రవి ఆల్ఫా పాఠశాల ఇర్ఫాన్ మరియు నారాయణ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లేబర్స్ కోడ్స్ లను రద్దు చేసేంతవరకు పోరాటం ఆగదు సిపిఐ & ఏఐటీయూసీ







**డోన్ టౌన్, ఫిబ్రవరి 12,(సీమ కిరణం న్యూస్):** కార్మికులను ఉద్యోగులను కట్టు బానిసలుగా చేసి వారి హక్కులను కాల రాస్తే మరో రెండవస్వసంత్ర ఉద్యమం తప్పదని పట్టణ కార్యదర్శి మూటా రాముడు మండల కార్యదర్శి నారాయణ ఏఐటీయూసీ కార్యదర్శ అబ్బాస్ పట్టణ కమిటీ కన్వీనర్ కోయిలకొండ నాగరాజ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు .స్థానిక డోన్ పట్టణంలో దేశవ్యాప్తంగా సర్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అమ్ముడుపోయి మన రాష్ట్రంలోని టిడిపి జనసేన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లు పార్లమెంట్లో లేబర్ కోడ్ లకు అనుకూలంగా ఓటు వేయడం దుర్మార్గమైన చర్య అని వారన్నారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సిగ్గు లేకుండా లేబర్ కోడ్ లు అమలు చేయడానికి సిద్ధమయ్యా అని అన్నారు చికాకు నగరంలో కార్మికుల రక్తతర్పముతో పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పనిని ఈరోజు బిజెపి ప్రభుత్వం కార్పొరేటర్ శక్తులకు లొంగి నరేంద్ర ప్రభుత్వం ఈరోజు 12 గంటల పని చేయాలని మహిళలు అర్ధరాత్రి కూడా 12 గంటల పని చేయాలని ఈ చట్టంలో తీసుకురావడం జరిగింది కార్మికుల పోరాటాల ఫలితంగా ఎనిమిది గంటల పని దినాలని పనిగంటలను ఎనిమిది నుంచి 12 గంటలకు మార్చారని ఓవర్ టైం కు అదనపు జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ధ్వంసం చేసిందని ఇప్పటివరకు గ్రామీణ పేదలకు ఉన్న ఉపాధి గ్యారెంటీ పోయిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రాణాలు పోయిన అను విద్యుత్ యజమాని ప్రజలకు నష్టపరిహారం ఇవ్వకుండా చట్టాన్ని మార్చిందన్నారు అదేవిధంగా ఆరుగాలం పంట పండించే రైతన్నకు గిట్టుబాటు ధర కల్పించాలని అమెరికా బొంబాయి మహానగరాల్లో ఉన్న భూస్వాముల భూములను కౌలుకు తీసుకున్న రైతులకు ఆహారపు ధాన్యాలు పండించిన కౌలు రైతులకు అన్ని సౌకర్యాలు అందించాలని అప్పులు చేసుకొని ఆత్మహత్యలకు పాల్పడుతున్న కౌలు రైతులను ఆదుకోవాలని అదే విధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని విజి రాంజీ పేరు తొలగించాలని ఉపాధి కార్మికులను వలసలు నివారించాలని సొంత గ్రామంలో పని కల్పించాలని వారు డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు అంగనవాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జులేఖ మహిళా సమాఖ్య జిల్లా గౌరవ అధ్యక్షులు లక్కీ బాలమ్మ మండల సహాయ కార్యదర్శి హుస్సేన్ పీరా పట్టణ కమిటీ కన్వీనర్ పుల్లయ్య చేతి వృత్తిదారుల జిల్లా కార్యదర్శి రామ్మోహన్ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు స్వర్ణలత అఖిల భారతీయ యువజన సమైక్య మండల కార్యదర్శి పృథ్వి కుమార్ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు రంగస్వామి ఆటో యూనియన్ నాయకులు వెంకటేష్ గౌడ్ మున్సిపల్ కార్మికులు ఆశా వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఉమక్క హుస్సేను బీ నాయకులు చిన్న వ్యాపారస్తుల నాయకులు శీను తాయన్న వివిధ సంఘాల బాధ్యులు మండల కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్ సివిల్ సప్లయర్స్ యూనియన్ నాయకులు రామాంజనేయులు మెడికల్ యూనియన్ నాయకులు మౌలాలి ప్రసాద్ భారత్ గ్యాస్ యూనియన్ నాయకులు అన్వర్ గౌసు ట్రాలీ ఆటో యూనియన్ నాయకులు శ్రీరాములు విద్యుత్తు రీడింగ్ యూనియన్ నాయకులు తరుణ్ నాగేంద్ర హమాలి యూనియన్ నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులందరికీ ప్రశాంతంగా మల్లన్న దర్శనం





భక్తుల రద్దీకి తగ్గట్లు సమగ్ర సదుపాయాలు

ఫిబ్రవరి 13 నుండి16 తేదీల్లో టోల్‌గేట్ రుసుము మినహాయింపు

24 గంటల ప్రయాణ రాకపోకలకు అనుమతి


జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**శ్రీశైలం/నంద్యాల, ఫిబ్రవరి 12, (సీమకిరణం న్యూస్):** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి, భక్తులు ప్రశాంతంగా స్వామి, అమ్మవార్ల దర్శనం చేసుకునేలా అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. గురువారం దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్‌తో కలిసి ఆమె పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన నాటి నుండి ఇప్పటివరకు 2,59,050 మంది భక్తులు స్వామి, అమ్మవార్ల దర్శనం చేసుకున్నారని తెలిపారు. నిన్న ఒక్కరోజే 69 వేల మంది భక్తులు దర్శనం చేసుకోగా, బుధవారం రాత్రి శివస్వాములు అధిక సంఖ్యలో దర్శనానికి హాజరయ్యారని చెప్పారు. నడకదారిన కైలాస మార్గం ద్వారా అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నారని వివరించారు. రానున్న రెండు రోజుల్లో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున అదనపు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు కల్పిస్తున్న సదుపాయాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు జారీ చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. పాతాళగంగ వద్ద పుణ్యస్నానాల కోసం వచ్చే భక్తులకు స్నాన ఘట్టాల వద్ద సమగ్ర సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 75 వేల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు వెల్లడించారు. దుస్తులు మార్చుకునే గదులు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, పారిశుధ్య చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీటి సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు వివరించారు. రవాణా సౌకర్యాల విషయమై ప్రతి ఐదు నిమిషాలకు ఒకసారి నంద్యాల – శ్రీశైలం మార్గంలో బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. మహాశివరాత్రి రోజున ఏపీఎస్‌ఆర్టీసీ తరపున 1,800 బస్సులు, తెలంగాణ రాష్ట్రం నుండి 1,000 బస్సులు, ఇతర ప్రాంతాల నుండి మొత్తం 3,000 బస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ బస్సుల కోసం ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలు గుర్తించి, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా పోలీసు, అటవీ శాఖ, దేవస్థానం మరియు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పటిష్ట ప్రణాళిక అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి 13, 14, 15, 16 తేదీల్లో టోల్ గేట్ల వద్ద రుసుము మినహాయింపు కల్పించినట్లు ప్రకటించారు. రాత్రివేళల్లో కూడా నిరంతర రవాణా సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. జంతు సంరక్షణలో భాగంగా అటవీ ప్రాంతంలో వాహనదారులు గంటకు 30 కి.మీ. వేగ పరిమితిని పాటించాలని విజ్ఞప్తి చేశారు. రాత్రి ప్రయాణాల్లో భద్రతా దృష్ట్యా ఒకేసారి పది వాహనాలను కాన్వాయ్ రూపంలో అనుమతించే విధంగా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. నడకదారిలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్లాస్టిక్ నిషేధం నేపథ్యంలో రెండు, ఐదు లీటర్ల ప్లాస్టిక్ బాటిళ్లకు అనుమతి లేకపోవడంతో అటవీ శాఖ అనుమతి పొంది బుధవారం మధ్యాహ్నం నుండి అర్థ లీటర్ నీటి బాటిళ్లను తీసుకురావడానికి అనుమతి కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. భక్తుల క్యూలైన్లలో తాగునీటి సదుపాయంతో పాటు చిన్నారులకు పాలు, బిస్కెట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహాశివరాత్రి రోజున సుమారు 1.50 లక్షల మంది భక్తులు విశ్రాంతి తీసుకునేలా అదనపు చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. గురువారం ఒక్కరోజే 71 వేల మంది భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా భక్తులు మరింత సౌకర్యవంతంగా, ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు, భద్రతా ఏర్పాట్లకు భక్తులు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది







రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి

అమ్మవార్లకు పట్టు వస్త్రాల సమర్పణ

దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

**శ్రీశైలం / నంద్యాల జిల్లా, ఫిబ్రవరి 12, (సీమకిరణం న్యూస్):** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో గురువారం సాయంత్రం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను ఘనంగా సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీశైలం క్షేత్రం దేశవ్యాప్తంగా విశిష్ట స్థానం కలిగిన శైవక్షేత్రమని, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాల సమర్పణ చేయడం ఆనందంగా ఉందన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలానికి భారీగా తరలివస్తున్న భక్తులకు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం, దేవస్థానం సమన్వయంతో చర్యలు కొనసాగిస్తున్నట్లు కలెక్టర్ మంత్రికి వివరించారు. ఆలయ ఏర్పాట్లు, భక్తులకు అందిస్తున్న సదుపాయాలపై మంత్రికి వివరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# డోన్ లోని సుందర్ సింగ్ కాలనీకి చెందిన వ్యక్తి మృతి

మాదార్ పురంలోని కోళ్ల ఫారం వద్ద వ్యక్తి మృతదేహం లభ్యం

కేసు నమోదు చేసుకున్న వెల్దుర్తి పోలీసులు



**వెల్దుర్తి, ఫిబ్రవరి 12, (సీమకిరణం న్యూస్) :** వెల్దుర్తి మండలంలోని మాదార్ పురం గ్రామ శివారులో అనుమానాస్పద పరిస్థితుల్లో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. సీఐ యుగంధర్ మరియు ఎస్సై ఎం నరేష్ తెలిపిన వివరాల ప్రకారం, డోన్ పట్టణంలోని సుందర్ సింగ్ కాలనీకి చెందిన సురేష్ (వయస్సు సుమారు 35 సంవత్సరాలు) మృతదేహం మాదర్ పురం గ్రామం బయట ఉన్న శివారెడ్డి కోళ్ల ఫారం గది ముందు లభ్యమైంది. సమాచారం అందుకున్న వెంటనే వెల్దుర్తి పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ప్రాథమిక వివరాల ప్రకారం, సురేష్ నిన్న రాత్రి కోళ్ల ఫారంలో పనిచేస్తున్న అల్లా ప్రకాష్ మరియు అతని స్నేహితుడు అమ్రేష్ నాయక్‌తో కలిసి మద్యం సేవించినట్లు తెలిసింది. ఆ తర్వాత ఏమి జరిగిందనే విషయం స్పష్టంగా తెలియరాలేదు. ఈ ఘటనపై సురేష్ తల్లి ఎలా వేనమ్మ పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత మృతికి గల అసలు కారణాలు వెలుగులోకి వచ్చే అవకాశముంది. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# బ్రహ్మగుండంలో టెంకాయల వేలంపాట

2,50,000 లక్షలకు టెంకాయల వేలంపాటను దక్కించుకున్న సరోజమ్మ

వేలంపాటలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు, స్థానికులు



**వెల్దుర్తి, ఫిబ్రవరి 12, (సీమకిరణం న్యూస్) :** ప్రముఖ శైవ క్షేత్రంగా పేరుగాంచిన బ్రహ్మగుండంలో గురువారం టెంకాయల వార్షిక వేలం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈవో ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేలంలో భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన టెంకాయల వేలంపాటలో సరోజమ్మ రూ. 2,50,000లకు అత్యధిక ధరకు వేలం దక్కించుకున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది వేలం ధర రూ. 30,000 తగ్గినట్లు అధికారులు తెలిపారు. గత సంవత్సరం టెంకాయల వేలం రూ. 2,80,000లకు ముగిసిన విషయం తెలిసిందే. వేలం ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించబడిందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, పర్యవేక్షణ అధికారి హనుమంతరావు, అభిమన్యరావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు ఈ నిధులు వినియోగించనున్నట్లు ఈవో ఆంజనేయులు తెలిపారు. భక్తుల సహకారంతో ఆలయ కార్యక్రమాలు సజావుగా కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

# బీర్‌ను సేవిస్తే లాభమా..? నష్టమా..? ప్రయోజనాలు కలగాలంటే ఎంత తాగాలి..?



వేసవి కాలం వచ్చిందంటే చాలు.. మద్యం ప్రియులు బీర్లను అధికంగా సేవిస్తారన్న విషయం అందరికీ తెలిసిందే. ఎర్రని ఎండలో చల్లని బీర్ తాగితే వచ్చే మజాయే వేరని చెప్పి మద్యం ప్రియులు బీర్లను తాగుతుంటారు. అయితే ఆరోగ్య పరంగా చూస్తే మోతాదులో బీర్ తాగితే లాభాలే పొందవచ్చని, కానీ అతిగా మాత్రం దీన్ని సేవిస్తే లాభాలు కలగకపోగా, నష్టాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బీర్ ప్రపంచ వ్యాప్తంగా చాలా పాపులర్ అయిన ఆల్కహాలిక్ బేవరేజ్‌గా ప్రసిద్ధి చెందింది. బీర్ తాగడం వల్ల పలు లాభాలు ఉంటాయని కొందరు ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. బీర్‌ను సేవిస్తే శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. శరీరం అంతర్గతంగా క్లీన్ అవుతుంది. అలాగే కిడ్నీ స్టోన్స్ కూడా కరిగిపోతాయి.

**మోతాదు మించకూడదు..**

బీర్ వల్ల అందానికి కూడా ప్రయోజనం కలుగుతుంది. బీర్‌ను కొందరు చర్మానికి నేరుగా అప్లై చేస్తారు. దీంతో ముఖంలో కాంతి పెరుగుతుంది. కొందరు జుట్టుకు కూడా అప్లై చేస్తారు. ఇది శిరోజాలను కాంతివంతంగా మారుస్తుంది. బీర్‌ను అధికంగా సేవిస్తే శరీరానికి హాని కలుగుతుంది. ముఖ్యంగా బరువు పెరుగుతారు. లివర్ చెడిపోతుంది. కాబట్టి మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు. వారానికి రెండు సార్లు ఒక గ్లాస్ చొప్పున బీర్ తాగవచ్చని ఆరోగ్య నిపుణుల అభిప్రాయం. ఇంతకు మించితే దుష్పరిణామాలు ఎదురవుతాయని చెబుతున్నారు. కొందరు మాంసాన్ని మారినేట్ చేసేందుకు బీర్‌ను కూడా ఉపయోగిస్తారు. దీంతో ముక్కలు టేస్టీగా ఉండడమే కాదు, మెత్తగా కూడా ఉడుకుతాయి.

**పొట్టలోని అసౌకర్యానికి..**

కడుపు నొప్పిగా ఉన్నప్పుడు ఒక బీర్ తాగితే పోతుందట. బీర్ సహజంగానే కార్బొనేటెడ్ డ్రింక్. కనుక పొట్టలో ఏర్పడే అసౌకర్యాన్ని ఇది తగ్గిస్తుంది. గ్యాస్, అల్సర్ ఉన్నవారు మాత్రం ఈ చిట్కా ప్రయోగించకూడదు. ఒక శుభ్రమైన వస్త్రాన్ని బీర్‌లో ముంచి ఆ వస్త్రంతో బంగారు నగలను తుడిస్తే అవి తళతళా మెరిసిపోతాయి. చర్మాన్ని మృదువుగా ఉంచడంలోనూ బీర్ పనిచేస్తుంది. బీర్‌ను స్నానం చేసే నీటిలో కాస్త పోసి స్నానం చేస్తే చర్మం మంచి నిగారింపును సొంతం చేసుకుంటుంది. రొయ్యల్ని వండేటప్పుడు కాస్త బీర్ చల్లితే కూర రుచిగా ఉంటుంది. అయితే బీర్ చల్లిన తరువాత ఏ కూరను అయినా సరే అతిగా ఉడికించకూడదు. లేదంటే చిదురు అయ్యే అవకాశాలు ఉంటాయి.

**శిరోజాలు, చర్మానికి..**

బీర్ వల్ల శిరోజాలకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. దీన్ని జుట్టుకు అప్లై చేస్తే మంచి కండిషనర్‌గా పనిచేస్తుంది. బీర్ తాగితే చర్మం తేమగా మారుతుంది. మృదువుగా ఉంటుంది. చర్మ కాంతి పెరుగుతుంది. అధిక వేడి వల్ల చర్మం రక్షించబడుతుంది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com